క్లుప్తంగా

ఓం శక్తి ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న భక్తులు

నగరి: స్థానిక ఓంశక్తి ఆలయం వద్ద కార్తీక శుక్రవారం పురస్కరించుకుని భక్తులకు అన్నదానం చేశారు. విశ్రాంత ఉద్యోగుల సేవ సంఘం నగరి యూనిట్ అధ్యక్షుడు కోలా రామచంద్రన్, జయలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులతో పాటు, పాదచారులకు అన్నదానం చేశారు. సభ్యులు బాలాజీ, భవానీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బుగ్గఅగ్రహారంలో..


అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు

నగరి: మండలంలోని బుగ్గఅగ్రహారంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీఅన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం దాతలు భక్తులకు అన్నదానం చేశారు. దామరపాకంకు చెందిన దాత శంకర అన్నదానం చేశారు. ఆలయంలో అన్నదానం చేయదలచిన వారు ముందురోజు పేరు నమోదు చేసుకోవాలని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గుణశేఖర్ తెలిపారు. ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

గంగాధర నెల్లూరు: మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది పని తీరు, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో జాప్యం ఉండకూడదని చెప్పారు. అనుమతి లేకుండా సెలవులు పెట్టడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీ యువకులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

3న భవన కార్మికుల మహాసభ


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పుత్తూరు: తిరుపతిలో డిసెంబర్ 3న భవన నిర్మాణ కార్మికుల తొలి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ నాయకుడు మహేష్ తెలిపారు. శుక్రవారం మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న క్లెమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. పనిలో ప్రమాదవశాత్తు మరణించిన, అంగవైకల్యానికి గురైన కార్మికులకు నష్ట పరిహారం పెంచాలని కోరారు. షెల్టర్లు నిర్మించి కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న మహాసభలో భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. నాయకులు శరవణ, చెంగయ్య, శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న రాంప్రసాద్ రెడ్డి

నింద్ర: మండలంలోని ఇరుగువాయి దళితవాడలో విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందిన రాజేష్, భాస్కర్ కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర మంత్రి రోజా సోదరుడు, వైఎస్సార్ సీపీ నేత రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. ఎంపీపీ దీప, వేణురాజు, సర్పంచ్ రాజేష్, నాయకులు లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపన

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం ప్రశాంత్‌నగర్‌లో వెలసిన శ్రీ శాస్త్రగిరి అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం మూలస్థానంలోని స్వామి వారికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం విశేష పూజలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తర్వాత హోమ పూజలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టాపనను పూర్తిచేశారు. సాయంత్రం ధ్వజారోహణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమం ఐదు రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ఆలయం డిసెంబర్ 28వ తేదీ వరకు తెరిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసుదేవా నంబుద్రి, సభ్యులు మహేష్, బాబు, రామ్మూర్తి, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టాలి

సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న రావాలి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ నగరి నియోజకవర్గ పరిశీలకుడు మధుసూదనరెడ్డి అన్నారు. శుక్రవారం పుత్తూరు ఆర్టీసీ కాలనీ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ వద్ద సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగుర వేశారు. ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీ శ్రేణులు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వడమాలపేటలో: వడమాల సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించి, గ్రామంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. నాలుగున్నరేళ్ల ప్రభుత్వం చేపట్టిని అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సురేష్‌రాజు, గ్రామ సర్పంచులు అంజమ్మ, శ్రీవిద్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉమాపతి, సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖర్, వాసు, బత్తయ్య, వెంకటరెడ్డి, లోకేష్‌రెడ్డి, హేమాద్రి, వెంకటముని, మురళి, కమల పాల్గొన్నారు.

నగరి: సంక్షేమ సారథి జగనన్న మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ భార్గవి అన్నారు. మండలంలోని మూలనెత్తం సచివాలయ పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పార్టీ జెండాను ఎగురవేసి, సచివాలయ పరిధిలో చేసిన అభివృద్ధి సంక్షేమాలు వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అంటూ వివరాలను సేకరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల నాయకులుతో గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులు, పరిష్కరించవలసిన సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూలనత్తం సచివాలయ పరిధిలోనే రూ.19.41కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు.


పుత్తూరులో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న మధుసూదనరెడ్డి

ఇది ప్రతి ఒక్కరికీ తెలియాలనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్ జయరామ్, ఎంపీటీసీ సభ్యులు యేసు, ఇమ్రాన్, నాయకులు పళని, సురేష్, రవి, మోహన్‌రాజ్, సెక్రటరీ రామూర్తి, గృహ సారథులు పాల్గొన్నారు.

బీరకుప్పంలో..

నగరి మండలంలోని బీరకుప్పం గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి పాల్గొన్నారు. పార్టీ జెండాను, సచివాలయ పరిధిలో నాలుగున్నర సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించే బోర్డును ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీరకుప్పం పంచాయతీలో రూ. 21.44 కోట్ల సంక్షేమం జరిగిందన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కన్నియప్ప, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్ మునస్వామి, ఎంపీటీసీ సభ్యుడు చంద్రారెడ్డి, నాయకులు దేవరాజ్, బాలకృష్ణారెడ్డి, శశి, గోవర్ధన్, భాస్కర్ పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను గెలిపించుకుందాం

గంగాధర నెల్లూరు: సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులందరికీ అందజేస్తున్న జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూర్ణ చంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని అంబోదర పల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ లావణ్య లోకనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్ణ చంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలను 99 శాతం నెరవేర్చారని గుర్తుచేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు అవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేసి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, రైతు భరోసా కేంద్రాల మండల అధ్యక్షులు బలరాం బాబు రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో సుధాకర్, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర రాజు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, జేసీఎంఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వరదరాజులు రెడ్డి, గంగయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి

కార్వేటినగరం: పేదలు ఆర్థికంగా ఎదగాలంటే జగనన్న మళ్లీ రావాలని మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని సర్పంచ్ ధనశేఖర్‌వర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం సచివాలయం పరిధిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పురంధర్, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, లోకనాథనాయుడు, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, శోభన్‌బాబు, ఆర్జునయ్య, పలువురు పాల్గొన్నారు.

బాలకృష్ణాపురంలో..

పాలసముద్రం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. బాలకృష్ణాపురంలో సర్పంచ్ శోభ, ఎంపీటీసీ లిఖిత ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ విద్యావతి ప్రజా ప్రతినిధులతో కలసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, వైఎస్సార్ సీపీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పుత్తూరు కేశవరెడ్డి జేఎస్‌సీ మండల కన్వీనర్ వేణు, ఎంపీటీసీ గోవిందరాజ్, చంద్రశేఖర్‌రాజు, షణ్ముగరెడ్డి, త్యాగరాజ్, అరుల్, నారాయణస్వామి, నాగరాజ్, దనంజయన్, ప్రేమ్, మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలి అంటే జగనన్న కావాలి

శ్రీరంగరాజపురం: సంక్షేమం కావాలి అంటే జగనన్న రావాలి అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మణి అన్నారు. మండలంలోని పిల్లారికుప్పం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ బోర్డును ప్రారంభించారు. ప్రధాన కుడలిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సర్పంచ్ లోకేష్, జెడ్పీటీసీ రమణప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గురవారెడ్డి, మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, తహసీల్దార్ బెన్నూరాజు, ఎంపీడీఓ కష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికే ప్రజల మద్దతు

పెనుమూరు(కార్వేటినగరం): సంక్షేమాభివృద్ధి పరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే ప్రజలు మద్దతు పలుకుతున్నారని మండల పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చార్వాకానిపల్లి సచివాలయంలో సర్పంచ్ నవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మురళి, సచివాలయ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, యతీశ్వర్‌నాయుడు, నీలా పండరీనాథ్, మునికృష్ణారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, గృహసారథులు, వలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

లబ్ధిని వివరించేందుకే..

నింద్ర: ప్రజలకు చేసిన మేలు తెలియ చేసేందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ దీప అన్నారు. మండలంలోని ఎలకాటూరు గ్రామంలో శుక్రవారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ జెండాను అవిష్కరించారు. పథకాల లబ్ధి వివరాల బోర్డును ప్రారంభించారు. ఎంపీడీఓ అరుణ, వైస్ ఎంపీపీ శుభ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వేణురాజు, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు విజేష్, కోఆప్షన్ సభ్యుడు అనిల్, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, రామచంద్రయ్య, సర్పంచ్ చంద్రబాబు పాల్గొన్నారు.


వడమాలపేటలో పథకాల బోర్డు ఆవిష్కరణ


నగరి: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


పాలసముద్రం: మాట్లాడుతున్న తులసీరామ్


గంగాధర నెల్లూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న మండల నాయకులు





కార్వేటినగరం: పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ శేఖర్‌రాజు, పెనుమూరు: చార్వాకానిపల్లిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, ఎస్సార్‌పురం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, నింద్ర: పథకాల బోర్డు ఆవిష్కరణ

ఆడుదాం ఆంధ్రకు సన్నద్ధం కావాలి

పుత్తూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఎంఈఓ తిరుమలరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సమావేశ మందిరంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలపై వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు జరిగే క్రీడలకు సంబంధించి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది చురుగ్గా వ్యవహరించాల న్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో డిసెంబర్ 15 నుంచి 20 వరకు, మండల స్థాయిలో డిసెంబర్ 21 నుంచి జనవరి 4 వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5 నుంచి 10 వరకు, జిల్లా స్థాయిలో జనవరి 11 నుంచి 21 వరకు, రాష్ట్ర స్థాయిలో జనవరి 22 నుంచి 21 వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ పోటీల్లో 15 ఏళ్లకు పైబడిన బాల,బాలికలకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలతో పాటు సంప్రదాయ యోగా, టెన్నికాయిట్, మారథాన్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి క్రీడాకారుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. వ్యక్తిగతంగా, జట్టుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలసుబ్రమణ్యం, ఎంఎల్‌ఓ దిలీప్, మండల కోఆర్డినేటర్ నందకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు లారీమోహన్, నారాయణరెడ్డి, గోపి, చిన్నా, పీఈటీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఓ తిరుమలరాజు

కేసుల పరిష్కారానికి కృషి చేయండి

పుత్తూరు: స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో డిసెంబర్ 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని పుత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సీ.రాఘవేంద్ర సూచించారు. శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రధానంగా చెక్కు, ప్రామిసరీ నోటు బాండు బౌన్స్ కేసులు రాజీ చేయాలని తెలిపారు. పెండింగ్‌లోని సివిల్, రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు, మనోవర్తి, ప్రీలిటిగేషన్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నగదుతో పాటు విలువైన కాలన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మానసిక ఆందోళనలకు దూరం కావాలంటే రాజీ మార్గమే సురక్షితమైనదని కక్షిదారులకు అవగాహన కల్పించాలని వివరించారు. తద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయవాదులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.జానకి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర, పక్కన జడ్జీలు జానకి, గోపాలకృష్ణ

తెప్పపై శ్రీనివాసుని కటాక్షం

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ కార్తీక తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం పద్మసరస్సులో తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కల్యాణ వేంకటేశ్వర స్వామి విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేశారు. 7 గంటలకు కల్యాణ వెంకన్న, 8 గంటలకు పద్మావతీ అమ్మవారి మూలవిరాట్‌లకు శుక్రవార అభిషేకాలను నిర్వహించారు. 9 గంటలకు ఉభయ నాంచారుల సమేతంగా కల్యాణ వెంకన్న ఉత్సవమూర్తులకు కల్యాణ మండపంలో ఏకాంతంగా స్నపన తిరుమంజనం నిర్వహించి, ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చారు. అనంతరం మేళ తాళాలు, భక్తుల కోలాట ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా పద్మసరస్సు వేంచేపు చేశారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన తెప్పపై అధిష్టింపజేశారు. తదుపరి వేద, నాద కచ్చేరీల నడుమ తెప్పపై ఐదు ప్రదక్షిణలు స్వామివారు జలవిహారం చేస్తూ భక్తులను కటాక్షించారు. ఇన్‌చార్జి డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నాలుగో రోజు శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి తెప్పపై జలవిహారం చేస్తారని అర్చకులు శ్రీధరభట్టాచార్య తెలిపారు.


తెప్పపై ఉభయదేవేరులతో విహరిస్తున్న కల్యాణ వెంకన్న

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

గంగాధర నెల్లూరు: ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1 వతేదీ సందర్భంగా మండలంలోని ముక్కళత్తూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం హెచ్ఐవీ, ఎయిడ్స్ , టీబీ వ్యాధుల నిర్మూలన, అవగాహన సమావేశం ఎన్‌జీవో–కోర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ సద్దాం మాట్లాడుతూ ఎయిడ్స్, టీబీ వ్యాధులను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వచ్చిన వారు మొదటి దశలోనే వైద్యులను సంప్రదించి సరైన చికిత్స చేయడం వలన నివారించ్చవచ్చని చెప్పారు. అనంతరం గ్రామంలోని మహిళలకు రంగోళి పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథులచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మి, రేవతి, పీఈ రాధ దుర్గా, మహిళలు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



పెనుమూరు(కార్వేటినగరం) : మండల కేంద్రంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో సమరసత సేవా పౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. అనంతరం వెయ్యిమందికి అన్నదానం చేశారు. ఉదయం భజన బృందాలతో ప్రదర్శనలు నిర్వహించారు. పెనుమూరు నగర వీధుల్లో భక్తి శ్రద్ధలతో సంకీర్తనలు చేశారు. ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రూపేశ్వర చైతన్యదాస్ మాట్లాడుతూ గ్రామాల్లో భక్తి భావాలను పెంపొందించేందుకు సమరసత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ మండల కన్వీనర్ వేణుగోపాల్‌యాదవ్, సుబ్రమణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

వెదురుకుప్పం : పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎంఈఓ మహేశ్వరరావు అన్నారు. మండలంలోని బొమ్మనదొడ్డ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. వచ్చే ఏడాదికి ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల వివరాలను సేకరించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న వసతులను తెలియజేసి, చేర్పించేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు.

వైఎస్సార్ ఆర్బీకే యాప్‌తో ఎన్నో లాభాలు

నగరి: రైతులు స్మార్ట్ ఫోన్లలో వైఎస్సార్ ఆర్బీకే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఎన్నో లాభాలున్నాయని వ్యవసాయ శాఖ ఏడీఏ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో రైతులకు ఆమె ఆర్బీకే యాప్‌పై ప్రత్యక్ష అవగాహన ఏర్పరిచారు. యాప్ ఎలా ఓపెన్ చేయాలి, ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ రావాలంటే ఏం చేయాలో వివరించారు. ప్రతి రోజూ పంట సాగు సంబంధిత అంశాలు, సూచనలు, మెలకువల సమాచారం అందుతుందన్నారు. కొత్త వంగడాలు, వాటి సాగుకు పాటించవలసిన పద్ధతులు తెలుస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో సాగుచేసే కొత్త తరహా పంటల సమాచారం కూడా తెలుసుకోవచ్చన్నారు. రైతులు తాము వాడడంతో పాటు ఇతర రైతులకు కూడా యాప్ గురించి వివరించాలన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

అవకతవకలు గుర్తించేందుకే సామాజిక తనిఖీ


ఉపాధి హామీ గ్రామసభలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ శేఖర్

పాలసముద్రం : ఉపాధిహామీ పథకంలో జరిగిన పనుల్లో అవకతవకలను గుర్తించేందుకే సామాజిక తనిఖీ చేస్తున్నారని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. శ్రీకావేరిరాజుపురం రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ గాలి మహేష్ బాబు, ఏపీఓ మార్గరేట్ సమీక్షంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో డీఆర్పీ రమణయ్య మాట్లాడుతూ 2022–23 ఆర్థిక సంవత్సరంలో 80 పనుల్లో రూ.50 లక్షల వరకు ఉపాధిహామీ పథకంలో పనులు చేశారు. చేసిన పనులను సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిల్లో పరిశీలించిందన్నారు. కూలీలకు బిల్లులు సక్రమంగా అందుతుందా లేదా అని కూడా గ్రామాల్లో పర్యటించి విచారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రంగనాథం, సచివాలయ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్ లోకేస్, ఉపాధిహామీ కూలీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో కలసిమెలసి ఉండాలి

పాలసముద్రం : గ్రామాల్లోని ప్రజలు అన్నదమ్ముల్లా కలసిమెలసి నడవాలని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. వెంగళరాజుకుప్పం దళితవాడలో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ ప్రసాద్ మాట్లాడారు. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైనందున ఎవరికి వారు నచ్చిన పార్టీలకు ఓట్లు వేసుకోవాలని, అంతవరకు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించుకోవాలన్నారు. చిన్న చిన్న గొడవలు వేసుకుని కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగరాదని వివరించారు. ముఖ్యంగా నాటుసారా విక్రయం, తయారు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మురుగేష్, చక్రవర్తి, హెడ్ కానిస్టేబుల్ జానకి, బాల, గ్రామస్తులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రసాద్

బస్సు డ్రైవర్‌పై యువకుల దాడి


దాడి చేస్తున్న యువకులు, గ్రామస్తులు

వెదురుకుప్పం : ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన మండలంలోని ధర్మలచెరువు గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి నుంచి పచ్చికాపల్లం మీదుగా పళ్లిపట్టుకు ప్రయాణికులతో వెళుతుండగా పచ్చికాపలం పెట్రోల్‌బంక్ వద్ద, కార్వేటినగరం నుంచి పచ్చికాపల్లం గ్రామానికి వస్తున్న కారు బస్సుకు అడ్డంగా రావడంతో కారు డ్రైవర్ మోహన్ ఎడమవైపు పల్లం ఉండడంతో క్రాస్ చేయడానికి వీలు లేకపోవడంతో రోడ్డుకు అడ్డంగా ఉంచారు. దీంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఈశ్వర్‌కి కారు డ్రైవర్ మోహన్‌కి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కారు డ్రైవర్ బంధువులు ధర్మలచెరువు గ్రామం వద్ద బస్సును అడ్డగించి, ఆర్టీసీ డ్రైవర్‌పై ముకుమ్మడిగా దాడి చేశారు. దీంతో బస్సు డ్రైవర్ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.